:: " శ్రీమద్భగవద్గీత " - కార్యక్రమ ముగింపులో ... :: (24.02.2021)

**01.** పల్లవి : శరణు శరణు నీకు జగదేక పతి కృష్ణ !
వరము నొసగవయ్యా వాసుదేవ కృష్ణ !! !! శరణు !!

**02.** చరణం : ముద్దులు విరిచినట్టి మాధవ కృష్ణ !
సుద్దులు చెప్పవయ్యా అచ్యుత కృష్ణ !
వొద్దు రాగదవయ్యా ఉపేంద్ర కృష్ణ !
ముద్దులు గురియవయ్యా ముకుంద కృష్ణ !! !! శరణు !!

**03.** చరణం : గొల్లెతల మరిగిన గోవింద కృష్ణ !
చెల్లునయ్యా నీ చేతలు శ్రీధర కృష్ణ !
అల్లన దొంగాడవయ్యా హరి శ్రీకృష్ణ !
మల్లుల గెలిచినట్టి మధుసూదన కృష్ణ !! !! శరణు !!

**04.** చరణం : గోవులగాచిన యట్టి గోపాల కృష్ణ !
వైవశమై మమ్మేలు శ్రీకర కృష్ణ !
నా విన్నపమాలించు నారాయణ కృష్ణ !
సేవకుడ జుమ్మీ నీకు శ్రీ వేంకట కృష్ణా !! !! శరణు !!

- - -